క్లుప్తంగా

రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలి

డిండి : అర్హులైన ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో రుణమాఫీని అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్ల వెంకటరమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తూం బుచ్చిరెడ్డి,మండల కార్యదర్శి కనకాచారి, మైనొద్దీన్, విజయేందర్ రెడ్డి, శైలేష్, కేశవులు, వెంకటేశ్వర్లు, నవీన్, లక్ష్మారెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మిర్యాలగూడ అర్బన్ : భారతీయ మజ్దూర్ సంఘం అనుబంధ సంఘం తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా చావ విజయ్, రీజినల్ కమిటీ అధ్యక్షుడిగా ఆర్.శ్రీనివాసరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా డి.ప్రసాద్, కార్యదర్శిగా కెవి.రమణారావు, కోశాధికారిగా డి.ఉపేందర్ తో పాటు మరి కొంత మందితో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొర్రె వేణు, గోపాల్, రమణారెడ్డి, నర్సింహులు, రవికుమార్, గుంటూరు శ్రీనివాస పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి

మిర్యాలగూడ అర్బన్ : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాంనగర్ లో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలనీలో ఎక్కువగా పేదల ఇళ్లలోనే ఉంటున్నారని, వారందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఈ అనంతరం పార్టీ బలోపేతంపై తీసుకోవలసిన చర్యలపై పార్టీ నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రహీం, వల్లపుదాసు శ్యాం, పాషా, రమేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.

సొంత భవనాలను నిర్మించాలి

వేములపల్లి (మాడుగులపల్లి) : మాడుగులపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, బొమ్మకంటి అంజయ్య, పఠాని శ్రీను, తంగెళ్ల నాగమణి, నాగయ్య, శ్రీను పాల్గొన్నారు.

ఆర్డీఓకు ముదిరాజుల వినతి

దేవరకొండ : ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దేవరకొండ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తుందని ఇప్పటికైనా ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కారం దిశగా దృష్టి సారించాలని కోరారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీఏలోకి మార్చాలని వినతిపత్రంలో ప్రభుత్వాన్ని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు రాసమల్ల నాగయ్య, జింకల లింగయ్య, రెడ్డి శంకర్, తూటుపల్లి శ్రీను, జింకల రవి, జింకల మధు, వెంకటయ్య, నవీన్, తదితరులు ఉన్నారు.

ఇద్దరు దొంగలకు రిమాండ్

యాచారం : ఓ మహిళ మెడలోంచి పుస్తెల తాడు చోరీకి యత్నించిన ఇద్దరు దొంగలను పోలీసులు శుక్రవారం రిమాండ్‌కు పంపారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. నల్లగొండ జిల్లా పీఏ పల్లి మండలం మూనవత్ తండాకు చెందిన మూనవత్ రమేష్, మేడ్చల్ జిల్లా కీసర మండలం బండ్లగూడ గ్రామానికి చెందిన సిలివేరు కిషోర్ రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మొగుళ్లవంపు గ్రామానికి చెందిన చిప్పలపల్లి రజిత మెడలోంచి మూడున్నర తులాల పుస్తెల తాడును చోరీ చేసేందుకు యత్నించారు. మెడలోంచి పుస్తెలతాడును లాక్కునేందుకు ప్రయత్నింగా రజిత కేకలు వేయడంతో చుట్టుపక్కల రైతులు వచ్చి వారిని చితకబాది యాచారం పోలీసులకు అప్పగించారు. ఈ ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ గోపాల్ తెలిపారు. అదే విధంగా రమేష్, కిషోర్‌లపై రంగారెడ్డి, మేడ్చల్, నల్లగొండ జిల్లాల్లో కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

పేకాట రాయుళ్లపై కేసు

మిర్యాలగూడ టౌన్ : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి నిందితులపై కేసు నమోదు చేసిన ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ కె. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఐలాపురం గ్రామ సమీపంలోని ఖాళీ స్థలంలో కొంత మంది పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. దీంతో అక్కడికి వెళ్లి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.4200నగదు, రెండు సెల్‌ఫోన్లు, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

డిండి : రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంపై శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ విత్తనోత్పత్తి కేంద్రం నుంచి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్‌లతో ర్యాలీ నిర్వహించారు. రైతు సంక్షేమాన్ని కోరుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. ఈనెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టే బడ్జెట్ ద్వారా రైతు భరోసా కింద అర్హులైన ప్రతి రైతుకు ఎకరానికి ఏటా రూ.15 వేలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన డిండి ఎత్తిపోతల పథకాన్ని రానున్న మూడు సంవత్సరాల కాల వ్యవధి పూర్తి చేసి దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు సాగు, తాగు నీటి అందిస్తామని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి వారం రోజుల లోపు 108 అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయడంతోపాటు 30 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అంతకు ముందు విత్తనోత్పత్తి కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు,, మండలాధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి,బద్దెల శ్రీను, గడ్డమీది సాయికుమార్, సిరాజ్ ఖాన్, రాంసింగ్, కాశన్న, భాస్కర్‌రెడ్డి, లక్పతినాయక్, భీముడు నాయక్, శశిధర్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్, సలయ్య, బుచ్చిరెడ్డి, మెనొద్దీన్, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.


డిండి : ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

త్రిపురారం : ఎన్నికల సమయంలో రుణమాఫీ చేస్తామని రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గొపగాని మాధవి అన్నారు. రూ. 2 లక్షల రుణ మాఫీ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి మొదటి విడత నిధులు విడుదల చేసిన సందర్భంగా శుక్రవారం త్రిపురారం మండలంలోని బాబుసాయి పేట గ్రామంలో రైతులతో కలసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గోపగాని మాధవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపగాని శ్రీనివాస్(బాచి), మాజీ సర్పంచ్ కలగాని శ్రవణ్ కుమార్, ఎంపీటీసీ గట్టు యాదగిరి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చెదురుపల్లి నాగరాజు, చిన్న జానకయ్య, బచ్చు రంగయ్య, గోపగాని నర్సయ్య, వెంకన్న, చిలుకూరి వెంకన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, పస్నూరి యుగంధర్‌రెడ్డి, నాయిని ప్రభాకర్‌రెడ్డి, అందుగుల ముత్యాలు, గంధం సురేష్, రమావత్ రవినాయక్, లాలునాయక్, కేతావత్ పాండునాయక్, శంకర్‌నాయక్, కొడిదాల వెంకటయ్య, వరికుప్పల పాండు పాల్గొన్నారు.


కొండమల్లేపల్లి : సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చింతపల్లి : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంబరాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, దొంతం సంజీవరెడ్డి, వెంకటయ్య గౌడ్, ముచ్చర్ల యాదగిరి, పవన్‌కుమార్, గోవర్ధన్, నరేందర్‌రావు, జహంగీర్, రియాజ్‌పాషా, శ్రీనివాస్‌యాదవ్, సిరాజ్‌ఖాన్, నర్సింహాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

- కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- హాలియా పీహెచ్‌సీ, జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆకస్మికంగా తనిఖీ
- విధులకు గైర్హాజరైన పీహెచ్‌సీ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

హాలియా : ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ సి నారాయణరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం హాలియా పట్టణంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాలియా పీహెచ్‌సీని సందర్శించి సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్, వార్డు, ల్యాబ్‌ను పరిశీలించారు. ఎలాంటి అనుమతి, సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన సీనియర్ అసిస్టెంట్ సురేందర్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. అనంతరం వైద్యాధికారి రామకృష్ణతో పాటు ఉప ఆరోగ్య కేంద్రాల ఇన్‌చార్జిలతో కలెక్టర్ సమావేశమయ్యారు. రోజు వస్తున్న ఔట్ పేషెంట్ల వివరాలు, గర్భిణుల నమోదు, ప్రసవాలు, మాత శిశు సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై సమీక్షించారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం హాలియా జెడ్పీహెచ్ఎస్‌ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల్లో ఉపాధ్యాయ, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులను చదివించి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. రెండు జతల యూనిఫాం వచ్చాయా? పాఠ్యపుస్తకాలు ఇచ్చారా.. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది..? గుడ్లు ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన షెడ్, భోజనాన్ని ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన షెడ్‌ను తాగునీటి సరఫరా కులాయిల వద్దకు మార్చాలని, కొత్త కిచెన్ షెడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, ఇంచార్జ్ హెచ్ఎం శైలజ తదితరులు ఉన్నారు.


హాలియా జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులను పాఠ్యాంశాలపై ప్రశ్నిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

కొనసాగుతున్న భూ నిర్వాసితుల ఆందోళన


ప్రాజెక్టు వద్ద నిరసన తెలుపున్న నిర్వాసితులు

చింతపల్లి : మండల పరిధిలోని కిష్టరాయినిపల్లి భూ నిర్వాసితుల ఆందోళన శుక్రవారం కొనసాగింది. నిర్వాసితులు ప్రాజెక్టు వద్ద టిప్పర్లను నిలిపివేయడంతో ఉదయం నుంచి రాత్రి వరకు వాహనాలు ఎక్కడికక్కడే ప్రాజెక్టు వద్ద నిలిచిపోయాయి. కిష్టరాయినిపల్లి ప్రాజెక్టు పరిధిలోని కిస్టరాయినిపల్లి, ఈదులగండి గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతులు ఆందోళనకు దిగారు. అధికారులు స్పందించి సరైన పరిహారం అందించాలని రైతులకు ఎకరానికి గత ప్రభుత్వం రూ.4.20లక్షల పరిహారం చెల్లించారని, కాని ఇప్పుడు ఒక ఎకరం భూమి రూ.40లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజీతో పాటు పునరావాసం కూడా ఇంత వరకు తమకు ప్రభుత్వం కల్పించలేదని ఆరోపించారు. గ్రామంలో కేవలం 25 కుటుంబాలకు మాత్రమే ప్రభుత్వం పరిహారం అందించిందని ఆరోపించారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని రైతులు పేర్కొన్నారు. రైతులు ఆందోళన చేపట్టడంతో నాంపల్లి సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ యాదయ్య నచ్చజెప్పినప్పటికి రైతులు ససేమిరా అన్నారు. దీంతో శనివారం దేవరకొండ ఆర్డీఓ కూడా రైతులతో నేరుగా మాట్లాడేందుకు రానున్నట్లు సమాచారం.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పెద్దవూర : వసతిగృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లా సహాయ గిరిజన అభివృద్ధి అధికారి(ఏటీడీఓ) వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్, ఎస్టీ రెగ్యులర్ హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది హాజరు పట్టికలు, వంటగది, భోజనాలను, మూత్రశాలలు, వసతి గృహ పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా వంటగది, హాస్టల్ పరిసరాల్లో బ్లీచింగ్ ఫౌడర్ చల్లాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. ఇప్పటికే పాత విద్యార్థులకు నోట్‌బుక్స్, దుప్పట్లు, చద్దర్లు పంపిణీ చేశామని, త్వరలోనే యూనిఫాంలు పంపిణీ చేస్తామని తెలిపారు. అర్హులైన విద్యార్థులు తెలుపు రంగు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తీసుకువచ్చి ప్రభుత్వ వసతి గృహాలలో చేరవచ్చునని తెలిపారు. ఆయన వెంట ఆశ్రమ పాఠశాల హెచ్ఎం డి.బాలోజీ, హెచ్‌డబ్ల్యూవో కొల్లు బాలకృష్ణ, అహల్య, వర్కర్లు నాగేందర్, సాంభయ్య, రాములమ్మ, వనజమ్మ, రాము, లక్ష్మమ్మ, చిన్నా, సోని తదితరులు ఉన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఏటీడీఓ వెంకటేశ్వర్లు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


త్రిపురారం : జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి


మిర్యాలగూడ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లర్స్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25వేల మొక్కలను నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కకూ జియో ట్యాగింగ్ చేపట్టి పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆగస్టు ఒకటి నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్లు వాడకాన్ని నియంత్రన జరుగుతున్నందునా ప్లాస్టిక్ కవర్లు అమ్మే వ్యాపారులకు ఆగస్టు ఒకటి వరకు గడువు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణచౌదరి, కోశాధికారి శ్రీనివాస్ ఉన్నారు.

త్రిపురారం : మొక్కల పెంపకం కార్యక్రమాన్ని అందరూ బాధ్యతగా తీసుకోవాలని సాగర్ ఎమెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో నిర్వహించిన మనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రభుత్వ లక్ష్యం మేరకు మొక్కలు నాటి పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, బిట్టు రవి కుమార్, అనుముల వెంకట్ రెడ్డి, నిడమనూరు మార్కెట్ మాజీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, అలంపల్లి జానయ్య, అమరేందర్ రెడ్డి బహునూతుల నరేందర్, పీబీ రవి, సలికంటి బాలకృష్ణ, సైదులు, పాలగాని సైదులు, గోవింద్, వెంకటేశ్వర్లు పలు శాఖల అధికారులు, పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని ఏఓ శ్రావణకుమారి కోరారు. శుక్రవారం మండలంలోని రైతు వేదిక వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నర్సింహా, మధు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

పాలేరుకు జలాలను తరలించడం సరికాదు

మిర్యాలగూడ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎండిపోయిన చెరువులను, కుంటలను నింపకుండా ఖమ్మం జిల్లా పాలేరుకు సాగర్ జలాలను తరలించడం సరికాదని ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లిలో నీళ్ల లేక ఎండిపోయిన పందిర్లపల్లి చెరువును ఆయన పరిశీలించి మాట్లాడారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా మిర్యాలగూడ మండలంలోని పందిర్లపల్లి, బాదలాపురం, రుద్రారం, లక్ష్మీపురం గ్రామాల్లోని చెరువులు, కుంటలు ఎండిపోవడంతో భూగర్భజలాలు అడుగంటి రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయాయన్నారు. ఇప్పటికైనా ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు స్పందించి నల్ల గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉన్న చెరువులను, కుంటలను నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోతుగంటి కాశీ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను పక్కదోవ పట్టిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : రైతులను పక్కదోవపట్టించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కొత్త డ్రామాకు తెరలేపి రైతులతో పాలాభిషేకాలను చేయించుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని హౌసింగ్ బోర్డులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు సంబంధించిన వడ్డీని ఎందుకు చెల్లించడం లేదన్నారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హన్మంతరెడ్డి, చిలుకూరి శ్యాం, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు మొదాల అశోక్, ప్రధాన కార్యదర్శి మేడి నవీన్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గ్రామీణ వైద్యులు

హాలియా : ఆర్ఎంపీలు, పీఎంపీలకు ప్రభుత్వం తరపున ప్రత్యేక శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించడంపై ఉమ్మడి అనుముల మండల సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గ్రామీణ సుశ్రుత వైద్యుల సంఘం తరపున సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారు నరేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, కత్తి కోటిరెడ్డి, ప్రధానకార్యదర్శి సబావట్ పాండునాయక్, తిరుమలగిరి మండల అధ్యక్ష, కార్యదర్శులు అంజిరెడ్డి, కొత్త వెంకటేష్, కోశాధికారి సైదులు, ఈసీ జానయ్య, సైదులు, శ్రీను పాల్గొన్నారు.

కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలి

దేవరకొండ : నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం కోలాటం, జానపద, యక్షగానం, బాగోతం కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన దేవరకొండ డివిజన్ కోలాటం కళాకారుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో అంతరించి పోతున్న కళలకు జీవం పోసి వృత్తి కళాకారులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంత కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో రాములు, సైదులు, పల్లె లాలమ్మ, పల్లె జ్యోతి, జయమ్మ, బుజ్జి, సంపతమ్మ, రాములమ్మ, బాలకిష్టమ్మ తదితరులు ఉన్నారు.

ఇంటి స్థలాలు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి

పెద్దవూర : సమాజంలో అత్యంత వెనుకబడిన కులాలు పూసల చాకలి(ఎంబీసీ)లకు వీకర్ సెక్షన్ కింద ఇంటి స్థలాలను మంజూరు చేయాలని పోతునూరు గ్రామస్తులు శుక్రవారం తహసీల్దార్ ఎస్.సరోజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలోని సర్వే నంబర్ 298 పక్కన ఉన్న 20 గుంటల ప్రభుత్వ భూమిలో ప్రతి పూసల చాకలి కులస్తులకు ప్రతి ఒక్కరికి వంద గజాల చొప్పున కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదమ్మ, నాగలక్ష్మీ, వెంకటయ్య, శ్రీను, వెంకటరమణ, వెంకటయ్య, వెంకటయ్య, శేఖర్, వెంకటేష్, లక్ష్మీ పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంబీసీలు

పోస్టుమాస్టర్‌కు సన్మానం


పోస్టుమాస్టర్ నరేష్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

గుర్రంపోడు : మండలకేంద్రంలోని సబ్ పోస్టు మాస్టర్ పానుగంటి నరేష్ బదిలీ సందర్భంగా శుక్రవారం స్థానిక తపాలా కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో నరేష్ అందరి మన్నలను పొందాడని కొనియాడారు. మండల ప్రజలకు సత్వర సేవలను అందించడంలో ఆయన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల బ్రాంచి పోస్టుమాస్టర్లు, కార్యాలయ సిబ్బంది సిహెచ్ యాదగిరి రెడ్డి, మామిడి నీలయ్య, రాజు, బుచ్చిరాములు, రామలింగయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని అల్వాల గ్రామానికి చెందిన కుప్పా రాములమ్మ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుంది. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి శుక్రవారం ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద ప్రజలను ఆదుకోవడానికే ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, పల్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సదాశివరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



దేవరకొండ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

దేవరకొండ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ శ్రీరాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు నేటికీ నోట్ పుస్తకాలు, దుప్పట్లు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే కలెక్టర్ ప్రభుత్వంతో చర్చించి అన్ని సంక్షేమ హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుప్పట్లు, బట్టలు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమావత్ లక్ష్మణ్‌నాయక్, బుడిగ వెంకటేష్, సిద్ధు, చరణ్, రాములు, సాయి, మనోజ్ పాల్గొన్నారు.

హాస్టళ్లకు దుప్పట్లు పంపిణీ చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దుస్తులు, దుప్పట్లు ఇవ్వాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్ నాయకులు వీరన్న, మనీ, గణేష్, అరుణ్, పాల్గొన్నారు.

సమస్యలపై పోరాడేది పీఆర్‌టీయూనే

మిర్యాలగూడ టౌన్ : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముందుండి పోరాడేది పీఆర్‌టీయూనేనని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పత్రికా సంపాదక వర్గసభ్యులు నర్సింహ్మనాయక్, మండల అధ్యక్ష, కార్యదర్శులు మునగాల రామిరెడ్డి, కందిమళ్ల వెంకట్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కాశయ్య, యాదగిరిరెడ్డి, దస్తగిరి, సుదర్శన్‌రెడ్డి, జిల్లా మండల బాధ్యులు నాగేందర్, నాగలత, పాల్గొన్నారు.

వేములపల్లి (మాడుగులపల్లి) : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యమని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పీఆర్‌టీయూతోనే రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు సజావుగా జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌నాయక్, వెంకటమ్మ, పద్మ, దయాకర్, వేణుగోపాల్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, ఇంతియాజ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, లింగారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ఖాజా మొయినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


వేములపల్లి : మాడుగులపల్లి జెడ్పీహెచ్ ఎస్‌లో సభ్యత్వ నమోదు చేస్తున్న నారాయణరెడ్డి